**Media Coverage Report: TCS InQuizitive 2025**

**Hyderabad** on 22-Aug-25 (Friday) at Bhartiye Vidya Bhavan

The New Indian - Hyderabad; Sunday 31 August 2025; Page 02

### Army Public School shines at TCS quiz

Hyderabad: Students of Army Public School emerged winners of TCS InQuizitive 2025 in Hyderabad. The flagship annual quiz saw participation from over 233 teams representing 30 schools, with students from classes 8 to 12 competing. After five intense rounds at the regional finals, Gyan Prakash and Bhavyman Sharma from Army Public School claimed the top spot, while Abdul Rafay and Abhiram from Little Flower High School finished runners-up.

Andhra Jyoti (Telugu) - Hyderabad; Friday 29 August 2025; Page 07

### టీసీఎస్ ఇన్‌క్విజిటివ్ 2025 విజేతలుగా ఆర్మీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు

**హైదరాబాద్ సిటీ, ఆగస్టు 28 (ఆంధ్రజ్యోతి):** టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) వార్షిక క్విజ్ పోటీ టీసీఎస్ ఇన్‌క్విజిటివ్- 2025 హైదరాబాద్ ఎడిషన్‌లో ఆర్మీ పబ్లిక్ స్కూల్‌కు చెందిన జ్ఞాన్ ప్రకాష్, భవ్యమాన్ శర్మ విజేతలుగా నిలిచారు. తెలుగు రాష్ట్రాల నుంచి కోదాడ, విశాఖపట్నం, ఖమ్మం, చిక్కమగళూరు వంటి ప్రాంతాల నుంచి 30 పాఠశాలల నుంచి 233 జట్లు పాల్గొన్నాయి. ఐదు రౌండ్ల తీవ్ర పోటీ అనంతరం ఆర్మీ పబ్లిక్ స్కూల్‌కు చెందిన జ్ఞాన్ ప్రకాష్, భవ్యమాన్ శర్మ విజేతలుగా నిలువగా.. లిటిల్ ఫ్లవర్ హైస్కూల్‌కు చెందిన అబ్దుల్ రఫే, అభిరామ్ రన్నరప్‌గా నిలిచారు. విజేత జట్టు జాతీయ ఫైనల్స్‌లో హైదరాబాద్ తరఫున పోటీపడనుంది. ఈ సందర్భంగా టీసీఎస్ సర్వీసెస్ అధ్యక్షులు వి.రాజన్న, టీసీఎస్ హైదరాబాద్ డెలివరీ సెంటర్ హెడ్ చల్లా నాగేశ్వర రావు విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

# టీసీఎస్ ఇన్‌క్విజిటివ్ 2025

## విజయం సాధించిన ఆర్మీ పబ్లిక్ స్కూల్‌కు చెందిన జ్ఞాన్ ప్రకాష్, భవ్యమాన్ శర్మ




హైదరాబాద్, ఆగస్టు 28(ఆంధ్రప్రభ) : టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) (బీఎస్ఈ : 532540, ఎన్ఎస్ఈ : టీసీఎస్) తమ ప్రతిష్ఠాత్మక వార్షిక క్విజ్ కార్యక్రమం, టిసిఎస్ ఇన్‌క్విజిటివ్ హైదరాబాద్ ఎడిషన్‌లో 30పాఠశాలల నుంచి రికార్డు స్థాయిలో 233కి పైగా జట్లు పాల్గొన్నాయని వెల్లడించింది. ఎనిమిది నుండి 12వ తరగతుల విద్యార్థులకు నిర్వహించిన ఈ కార్యక్రమం నగర యువత మేధో నైపుణ్యాన్ని ప్రదర్శించింది. రీజినల్‌ఫైనల్స్‌లో అత్యంత ఆసక్తిగా జరిగిన ఐదు రౌండ్ల క్విజ్ పోటీల తర్వాత, ఆర్మీ పబ్లిక్ స్కూల్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న జ్ఞాన్ ప్రకాష్, భవ్యమాన్ శర్మ విజేతలుగా నిలిచారు. లిటిల్ ఫ్లవర్ హై స్కూల్‌కు చెందిన అబ్దుల్ రఫే, అభిరామ్ రన్నరప్ స్థానాన్ని దక్కించుకున్నారు. ప్రాంతీయ పోటీల విజేతలకు బహుమతులను అందించే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, టెక్నాలజీ సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీసెస్ అధ్యక్షుడు వి రాజన్న, టీసీఎస్ హైదరాబాద్ డెలివరీ సెంటర్ హెడ్ చల్లా నాగేశ్వరరావు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వి రాజన్న మాట్లాడుతూ... టీసీఎస్ ఇన్‌క్విజిటివ్ 2025 హైదరాబాద్ ఎడిషన్‌లో పాల్గొన్న విద్యార్థులు ప్రదర్శించిన అసాధారణ ప్రతిభను చూసి తాను చాలా సంతోషంగా ఉన్నానన్నారు. వారి మేధో చురుకుదనం, అభ్యాసం పట్ల మక్కువ, కొత్త ప్రమాణాలను నెలకొల్పాయన్నారు. చల్లా నాగ్ మాట్లాడుతూ... సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, కళలు, క్రీడలు, పర్యావరణం మొదలైన విభాగాల్లో విద్యార్థులు చూపిన ఉత్సాహం, జ్ఞానం, శీఘ్ర ఆలోచన అద్భుతమన్నారు.

| **Online** | | | |
|---|---|---|---|
| 29 Aug 2025 | Army Public Schools Gyan Prakash, Bhavyman Sharma Triumph at TCS InQuizitive 2025 | Deccan Chronicle | Online Web |
| 16 Aug 2025 | TCS క్విజ్: 5 రౌండ్లలో తీవ్ర పోటీ.. నేషనల్ ఫైనల్స్కు ఎంపికైన హైదరాబాద్ విద్యార్థులు వీరే | Samayam | Online Web |